
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

16 జనగామ

సోమవారం 21, ఆగస్టు 2017




సెంటర్ స్ప్రెడ్‌లో...

వరంగల్ రేంజ్ సీఐల..

అంతర్మథనం

- తమ భవితవ్యం తేల్చాలని అధికారులకు మొర
- పదోన్నతుల వ్యవహారంలో నాన్చుడు వైఖరిపై అసంతృప్తి
- సామూహిక సెలవులకు సిద్ధమైనట్లు సమాచారం
- పోలీసుశాఖలో చర్చోపచర్చలు

బోనమెత్తిన జిల్లా



బోనాలతో తరలివస్తున్న మహిళలు

జిల్లా వ్యాప్తంగా బోనాల పండుగ అత్యంత వైభవంగా జరిగింది. శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో ఊరూవాడా కదిలివచ్చింది. జనగామ పట్టణంలో శివ సత్తులు నృత్యాలు, పూనకాలతో ఊగిపోయారు. డప్పు చప్పుళ్లు, డోలు వాయిద్యాల మధ్య మహిళలు బోనాలతో దేవాలయాలకు తరలివచ్చి నైవేద్యాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో విలసిల్లాలని దేవతలను మొక్కుకున్నారు. అనంతరం తల్లులకు కోళ్లు, మేకలను బలిచ్చి విందుచేసుకున్నారు.

- జనగామ కల్చరల్

మహంకాళి ఆలయంలో నైవేద్యం సమర్పిస్తున్న మహిళలు

డప్పుచప్పుళ్లతో తరలివచ్చిన మహిళలు

అమ్మవారికి నైవేద్యం సమర్పించిన భక్తులు

16

పూనకంతో నర్తించిన శివసత్తులు

ఇంటింటా పండుగ వాతావరణం

విందు, వినోదాలలో మునిగితేలిన ప్రజానీకం

పారిశుధ్యం

అధ్వానం

హిమ్మత్‌నగర్‌లో జాడలేని స్వచ్ఛభారత్

- కలుషితమవుతున్న తాగునీరు
- కానరాని సైడ్‌కాల్వలు
- రోడ్లపై పారుతున్న మురుగునీరు
- పనిచేయని చేతిపంపులు
- మురుగుదొడ్లు ఇరవై శాతమే

ఆంధ్రజ్యోతి విలేజ్ విజిట్ Village Visit

వివరాలు : 2లో..



సెంటర్ స్ప్రెడ్‌లో...

పండుటాకుల

గుండెగోడు

బుక్కెడు బువ్వకు తండ్లాడుతున్న వృద్ధులు

- బతికుండగానే నరకం చూపిస్తున్న కొడుకులు
- కోట్లకు పడగలెత్తినా కనికరం చూపడంలేదు
- కాటికెళ్లే వయసులో ఈసడించుకుంటున్నారు
- తాము తండ్రులమేనన్న ధ్యాసే ఉండడంలేదు
- ఇంటి ముందు మెట్లకింద మంచాలేస్తున్నారు
- రోజురోజుకూ మంటగలుస్తున్న మానవత్వం
- శాపంగా మారుతున్న వృద్ధాప్యం
- నేడు వృద్ధుల దినోత్సవం

మనిషి రోజురోజుకూ తన జ్ఞానాన్ని పెంచుకుంటున్నాడు.. కాని మానవత్వాన్ని తుంచుకుంటున్నాడు. తన పిల్లల్ని పెంచుకుంటూ.. తనను కన్నవారిని మరిచిపోతున్నాడు. దేవాలయాల్లో అన్నదానం చేస్తున్నా.. పండుటాకులకు పట్టెడన్నం పెట్టడంలేదు. కోట్లకు పడగలెత్తినా.. అమ్మానాన్నలకు అణాపైసా ఇవ్వడంలేదు. తను ఖరీదైన భవనంలో ఉంటూ.. వారిని పూరిగుడిసెలో, లేదంటే ఇంటి ముందు మెట్లకింద ఉంచుతున్నాడు. ఇది నేటి వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్య. నేడు వృద్ధుల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

- లింగాలఘణపురం

గీతన్నకు 'గిరక' ప్రదాయిని

వివరాలు : 7లో..

ఆహ్లాదాన్నిస్తున్న బొగత జలపాతం

పారిశుధ్యం అధ్వానం

హిమ్మత్‌నగర్‌లో జాడలేని స్వచ్ఛభారత్

- కలుషితమవుతున్న తాగునీరు
- కానరాని సైడ్‌కాల్వలు
- రోడ్లపై పారుతున్న మురుగునీరు
- పనిచేయని చేతిపంపులు
- మరుగుదొడ్లు ఇరవై శాతమే





ఇరవైమూడొందల జనాభా, ఎనభై శాతం అక్షరాస్యత కలిగిన హిమ్మత్‌నగర్ గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూడేళ్లుగా స్వచ్ఛబారత్ గురించి ఇంటింటికీ డప్పు కొట్టి చెబుతున్నా ఇక్కడ ఎవరికీ పట్టడంలేదు. అంతకుముందు శివారు పల్లెగా ఈ గ్రామం పన్నెండేళ్ల క్రితమే గ్రామపంచాయతీగా ఏర్పడింది. అయినప్పటికీ ఈ ఊళ్లో నేటికీ కేవలం 20 శాతం మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయంటే గ్రామం ఎంతమేర అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. పారిశుధ్యంపై వారికి అవగాహన కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారు. ఫలితంగా అభివృద్ధి అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

- జఫర్‌గడ్



ఇండ్ల ముందు నిలిచి దుర్వాసన కొడుతున్న మురికి నీరు

జఫర్‌గడ్

రాష్ట్రాలు, జిల్లాలు, చివరకు గ్రామ పంచాయతీలు కూడా మారాయి. అయినప్పటికీ ఆ గ్రామంలో అభివృద్ధి జాడలు చూద్దామన్న ఎక్కడా కంటికి కనిపించవు. హిమ్మత్ అనగా పట్టుదల. కాని అది ఆ గ్రామం పేరులో తప్ప అభివృద్ధిలో భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్ పదవిలో ఉన్నప్పటికీ అభివృద్ధి అంతంత మాత్రమే జరిగింది. 1994 వరకు మండల కేంద్రం జఫర్‌గడ్ శివారు పల్లెగా ఉన్న హిమ్మత్‌నగర్ కేంద్రంగా గుంటూరుపల్లి, గువ్వలగూడెం గ్రామాలతో కలిసి 1995లో ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఆవిర్భవించింది. అప్పటినుంచి పాలకులు మారినా, సర్పంచ్‌లు మారినా గ్రామంలో అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

రోడ్లపై మురుగునీరు..

గ్రామంలో ఉన్న కొద్ది పాటి సైడు కాల్వలను శుభ్రం చేసే సిబ్బంది లేక చెత్తా, చెదారంతో నిండి పోయాయి. సైడు కాల్వల కొరత ఉండటంతో మురికి నీరు రోడ్లపైకి వస్తోంది. మరి కొన్ని కాలనీల్లో ఇళ్ల ముందు నిలిచిన మురికి నీరు వెదజల్లుతున్న దుర్వాసనతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు.



హిమ్మత్‌నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

కలుషితమవుతున్న తాగునీరు

గ్రామంలో గేట్ వాల్వులు చెత్తలో కూరుకుపోయాయి. అక్కడ తాగునీరు కలుషితమమై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో సైడు కాల్వల నిర్మాణం చేపట్టి పారిశుధ్యాన్ని కాపాడాలని గ్రామస్థులు పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా వారి మొరను పట్టించుకున్న నాథుడే లేడు.

శివారు పల్లెల్లోనూ అదే పరిస్థితి

హిమ్మత్‌నగర్ శివారు పల్లెలు గువ్వలగూడెం, గుంటూరుపల్లి, గ్రామాల్లోనూ డ్రెయినేజీ, వీధి దీపాలు, తాగు నీరు, అంతర్గత రోడ్ల సమస్యలు ప్రధానంగా వేధిస్తున్నాయి. గువ్వలగూడెం వాసులు గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు వసతి లేక సూరారం నుండి తిరిగి వెళ్లాల్సి వస్తోంది. గుంటూరుపల్లికి వెళ్లాలన్నా రోడ్డు వసతి లేక ఇబ్బందులు పడుతున్నారు.

బస్సు వసతి ఉన్నా ఫలితం లేదు

హిమ్మత్‌నగర్ గ్రామానికి జఫర్‌గడ్ మండల కేంద్రం నుంచి తారు రోడ్డు ఉండి, బస్సు వసతి ఉన్నా ఫలితం లే దు. గతంలో ఉన్న నైట్ హాల్టు బస్సును రద్దు చేసిన ఆర్టీసీ అధికారులు రోజుకు 3 ట్రిప్పులు నడిపిస్తున్నారు. నైట్ హాల్ట్ బస్సు లేక పోవడంతో మార్కెట్‌కు వెళ్లే రైతులు జఫర్‌గడ్‌కు కాలి నడకన వెళ్లాల్సిన దుస్థితి ఉంది.

వేరు వేరుగా శ్మశాన వాటికలు

గ్రామంలో దళితులు, ఇతర కులాల వారికి వేరు వేరుగా శ్మశాన వాటికలు ఉన్నాయి. దళితుల శ్మశాన వాటిక జఫర్‌గడ్ పెద్ద చెరువు కట్టపై ఏర్పాటు చేసుకున్నారు. మరి కొందరు చెరువు లోపల ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికైనా అందరికి ఒకే చోట శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



1.తాగు నీటి పైప్‌లైన్ కోసం తీసిన కందకం
2.పని చేయని చేతి పంపు
3. కూరుకు పోయిన గేట్ వాల్

20 శాతం కూడా లేని మరుగు దొడ్ల నిర్మాణం

గ్రామంలో కనీసం 20 శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరగలేదు. ఈజీఎస్ పథకం కింద ప్రభుత్వం ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించాలని ప్రయత్నిస్తున్నా ప్రజల్లో అవగాహన లేక పనిజరగడంలేదు. వారిని చైతన్యపరచడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపడం లేదు. అందుకే మరుగు దొడ్ల నిర్మాణం 20 శాతానికి మించలేదు.

హిమ్మత్‌నగర్ ప్రొఫైల్

గ్రామం :	హిమ్మత్‌నగర్
మండలం :	జఫర్‌గడ్
మొత్తం జనాభా :	2,304
పురుషులు :	1,153
మహిళలు :	1,151
ఓటర్లు :	1,950
పురుషులు :	1,050
మహిళలు :	900
అక్షరాస్యత :	80 శాతం
రేషన్ కార్డులు :	757
అన్నపూర్ణ :	10
అంత్యోదయ :	29
రేషన్ షాపులు :	1
పింఛన్‌లు :	420
వృద్ధులు :	306
దివ్యాంగులు :	24
వితంతువులు :	90
ఓహెచ్‌ఎస్సార్ ట్యాంకులు :	2
చేతి పంపులు :	13
పని చేయనివి :	2
ప్రభుత్వ పాఠశాలలు :	2

ప్రభుత్వ సహాయంతో గ్రామాభివృద్ధికి పాటుపడతా

- ఇంతల రమేష్, సర్పంచ్ హిమ్మత్‌నగర్



గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి పాటు పడతాను. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తగిన ప్రణాళికలను తయారు చేస్తున్నాం. ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా.

పోచమ్మ ఆలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి

బోనం సమర్పించిన ఎర్రబెల్లి ఉష

దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉష ప్రారంభించారు. వందల ఏళ్ల క్రితం నిర్మించిన పోచమ్మతల్లి ఆలయం శిథిలావస్థకు చేరగా దానిని గ్రామ సర్పంచ్ బస్వ మల్లేశం ఆధ్వర్యంలో గ్రామస్థులు తొలగించారు. ఆతర్వాత పోచమ్మతల్లి విగ్రహం లోతున పడి ఉండటంతో గత పది రోజుల క్రితం విగ్రహాన్ని పైకి లేపి విగ్రహ పునఃప్రతిష్ట జరిపారు. దాతల సహకారంతో కేవలం 10రోజుల్లోనే ఆలయ నిర్మాణం పూర్తి చేశారు. ఆదివారం నిర్వహించిన బోనాల పండుగలో ఆమె పాల్గొని బోనమెత్తుకున్నారు. ఆలయంలో కుమ్మరి పూజారి పోరండ్ల పుల్లయ్య ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బస్వ మల్లేశం, ఎంపీటీసీ బస్వ వెంకన్న, ఉప సర్పంచ్ గుడుగుంట్ల మల్లయ్య, కారోబార్ మాటూరి నర్సింహులు, టీఆర్ఎస్ నాయకులు రుద్రోజు వీరాచారి, బస్వ రమేష్, మాటూరి సత్యనారాయణ, బస్వ సోమయ్య, బాషిపాక కొండయ్య, పగిడిపెల్లి సతీష్, దూడల రాజు, పుప్పాల సోమేష్, బస్వ రవీందర్, బస్వ యాకన్న,పుప్పాల విష్ణు, బస్వ నాగరాజు, దయాకర్, ప్రభాకర్, పోరండ్ల అంజయ్య పాల్గొన్నారు.



బోనంతో వస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు సతీమణి ఉష

అన్ని వర్గాలను ఆదుకునేందుకు కేసీఆర్ కృషి



వెల్దిలో శ్మశాన వాటిక పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

రఘునాథపల్లి రూరల్ : ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాడని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్నాడని కొనియాడారు. ఆదివారం మండలంలోని వెల్ది గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.9.5 లక్షలతో నిర్మించే శ్మశాన వాటిక పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పశువుల ఆస్పత్రి వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించిందని చెప్పారు. అలాగే రూ. 1.60 లక్షల చొప్పున 12 పాఠశాలల్లో వంటశాలలు, రూ.2 లక్షల చొప్పున ఆరు మరుగు దొడ్లు నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఆయన వెంట ఎంపీపీ దాసరి అనిత, జడ్పీటీసీ బోనోతు శారద, సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, మరుజోడు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పోకల శివకుమార్, దావరి యాకయ్య, చెంచు రమేష్, దాసరి బుగ్గయ్య, భూక్య హుస్సేన్, లోనె శ్రవణ్‌కుమార్, ఎండీ. బాషుమియా, దుబ్బాక నాగేష్, బిర్రు మధు, చింతల పెనీనా, మడ్లపల్లి సునీత, గ్రామ కార్యదర్శి రవీందర్, ఏపీవో ప్రేమయ్య, స్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

ఎరుకుల ఎదుగుదలకు ప్రభుత్వం కృషి..

రఘునాథపల్లి: విద్య ద్వారానే సర్వం సాధించడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్యభవనంలో ఆదివారం జరిగిన ఎరుకల ఆత్మీయ సమావేశానికి ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు కూరకుల రాంచంద్రం అ ధ్యక్షత వహించగా ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎరుకల ఆత్మగౌరవాన్ని నలుమూలల చాటి చెబుతామ న్నారు. వారి ఎదుగుదలకు ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందన్నారు. ఆత్మవిశ్వాసంతో ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని కోరారు. ఎరుకలు అన్ని రంగాలలో రాణిస్తూ సమాజంలో సగౌరవంగా తలెత్తుకొని నిలవాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక సబ్సీడీ రుణాలతో వృత్తికి ఆదరణ చూపి ఆదుకోవడానికి అంకితభావంతో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎరుకల ప్రజాసంఘం అధ్యక్షుడు కుతది కుమార్, ఎరుకల సంఘం నాయకులు శ్యామలరమణ, రాజు, ఎల్లయ్య, సోమలక్ష్మి, ఎంపీపీ దాసరి అనిత, జడ్పీటీసీ బానోతు శారద, నామాల బుచ్చయ్య, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, నల్లగొండ శ్రీనివాస్, వెలుగు నాగార్జున, ఎంపీ.రమణ, నాగరాజు పాల్గొన్నారు.

మానుకోటలో భారీ చోరీ

పది లక్షల విలువైన బంగారు నగలు, వెండి విగ్రహం అపహరణ

క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించిన పోలీసులు



వివరాలు సేకరిస్తున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్, టౌన్ సీఐ జబ్బార్

మహబూబాబాద్ క్రైం : జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన అంకతి సురేందర్ ఇంట్లో ఆదివారం తెల్లవారుజామున రూ.10 లక్షల విలువైన బంగారు నగలు, వెండితో తయారు చేయించిన లక్ష్మి విగ్రహం చోరీ అయిందని మానుకోట డీఎస్పీ రాజమహేంద్రనాయక్ తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం..

శ్రీనగర్ కాలనీలో అంకతి మల్లయ్య మూడు రోజుల క్రితం చివరి శ్రావణ శుక్రవారం రోజు కావడంతో హైదరాబాద్‌లోని తన పెద్ద కుమార్తె సుష్మను పిలిపించి ఇంట్లో లక్ష్మీదేవి వ్రతం నిర్వహించారు. వ్రతం చేస్తున్న క్రమంలో ఇంట్లో ఉన్న 13 తులాల బొట్లోర్సా, మూడు వరుసల గొలుసు, ఆరు తులాల గుండ్ల హారం, రెండు తులాల సాధారణ గొలుసు, రెండు తులాల చెవికమ్మలు, బుట్టాలు, రెండు తులాల చెంపచేరాలు, 5 తులాల నల్లపూసల గొలుసులు అమ్మవారికి అలంకరించారు. 8 తులాల వెండితో లక్ష్మీదేవి విగ్రహాన్ని అమ్మవారి వద్ద ఉంచారు. హిందువుల సంప్రదాయం ప్రకారం లక్ష్మీదేవికి అలంకరించిన నగలు మూడు రోజుల వరకు అలాగే ఉంచాలి. ఆదివారం రోజు గడిస్తే నగలను అమ్మవారి విగ్రహం నుంచి తీసుకోనేవారు. శనివారం రాత్రి భార్య గీత పెద్ద కుమార్తె సుష్మ, చిన్న కుమార్తెతో పాటు12 గంటల వరకు టీవీ చూస్తూ గడిపారు. అనంతరం సురేందర్ రాత్రి తెల్లవారుజామున 3 గంటల వరకు టీవీ చూస్తూ మెలకువగానే ఉన్నాడు. ఆ తర్వాత నిద్రకు ఉపక్రమించిన సురేందర్ తెల్లవారుజామున 6 గంటలకు బాత్‌రూంకు వెళ్లేందుకు బయటకు వచ్చాడు. ఈ క్రమంలోనే పూజగది తలుపులు తెరిచి ఉండడంతో లక్ష్మీదేవి విగ్రహానికి అలంకరించిన నగలు ఉన్నాయా అని పరిశీలించారు. లక్ష్మీదేవి విగ్రహానికి నగలు లేకపోవడంతో భార్య గీతను అడగగా తీయలేదని చెప్పడంతో అయోమయానికి గురయ్యారు. వెంటనే కాలనీవాసులను పిలిచి విషయాన్ని తెలిపారు. అలాగే పోలీసులకు సైతం సమాచారం అందించారు. దీంతో డీఎస్పీ రాజమహేంద్రనాయక్, టౌన్ సీఐ జబ్బార్, ఎస్సై తిరుపతిలు రంగప్రవేశం చేసి సంఘటన స్థలాన్ని క్షుణంగా పరిశీలించి, ఇంటికి ఎవరెవరు వచ్చారనే కోణంలో విచారణ చేపట్టారు. ఎవరిమీదైనా అనుమానం ఉందా అనే వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అయితే తెల్లవారుజామున 3 గంటల సమయంలో నగలు చోరీకి గురయ్యాయని సురేందర్ తెలిపినట్లు పోలీసులు తెలిపారు.

వరంగల్ నుంచి క్లూస్‌టీంను రప్పించి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ.. ఇప్పటికీ కొంత సమాచారం లభించిందని, క్లూస్‌టీం సేకరించిన వివరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టి త్వరలోనే కేసును ఛేధిస్తామని తెలిపారు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దర్యాప్తు వేగవంతం చేసేందుకు టౌన్ సీఐ జబ్బార్, సీసీఎస్ ఎస్సై కనకయ్యలతో కూడిన స్పెషల్ టీంలతో గాలింపు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

రఘునాథపల్లి రూరల్ : వరంగల్ - హైదరాబాద్ జాతీయ రహదారిపై నిడొండ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో బి. ఏడుకొండలుకు తీవ్రంగా గాయాలయ్యాయి. ఇతడు నెల్లూరు జిల్లా కావలి గ్రామానికి చెందిన వాడు. కాగా రఘునాథపల్లిలో తాపీ పని చేసుకుంటూ కుటుంబంతో ఉంటున్నాడు. మోటారు సైకిల్‌పై జనగామాకు వెళ్ళి తరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వెంటనే ఏడుకొండలును ప్రథమ చికిత్స కోసం పోలీసులు ప్రైవేటు వాహనంలో జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

గుండాల : మండలంలోని తుర్కలషాపురం గ్రామంలో ఆదివారం కుక్కల దాడికి 3 గొర్రెలు మృతి చెందగా 15 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. గ్రామానికి చెందిన వంగూరి లింగయ్య, వంగూరి పరశురాములు గొర్లు మేపుతుండగా కుక్కలు దాడి చేశాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సర్పంచ్ మల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

పాలకుర్తి : మండలంలోని పాలకుర్తి, బమ్మెర గ్రామంలో ఆదివారం అక్రమంగా నిలువుంచిన పీడీఎస్ బియ్యంను పట్టుకోని సీజ్ చేసినట్లు కొడకండ్ల పౌరసరఫరాల డీటీ బి. హరిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తిలో చారగొండ్ల రాజు వద్ద 5 క్వింటాళ్లు బమ్మెరకు చెందిన నమోశివాయ వద్ద 25 క్వింటాళ్ల బియ్యంను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.



బమ్మెరలో పట్టుకున్న బియ్యం

ప్రశాంతంగా సాక్షర భారత్ పరీక్షలు



బమ్మెరలో పరీక్ష రాస్తున్న వయోజనులు

జనగామ రూరల్: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రభుత్వం సాక్షరాభారత్ రూపంలో ముందుకు తీసుకెళుతుంది. అందులో భాగంగా వయోజనులను అక్షరాస్యులుగా చేసేందుకు రాత్రివేళల్లో చదువుకునే వీలు కల్పించింది. 2010లో అట్టహాసంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం గ్రామీణుల పాలిట అక్షరదివ్వెగా వెలుగుతోంది. అందులో భాగంగానే మండలంలోని 18 గ్రామ పంచాయతీ కార్యాలయల్లో సాక్షర భారత్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. అభ్యాసకులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పరీక్షలు న్విహించారు. ఈ పరీక్షలకు మండలంలో 130 మంది వయోజనులు హాజరు కాగా అందులో 11 మంది పరుషులు, 112 మంది మహిళలు ఉన్నారు. వడ్లకొండలోని వయోజన విద్యాకేంద్రం సెంటర్‌ను ఎంసీవో పోగుల చంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ పరీక్ష కేంద్రంలో గ్రామ కో- ఆర్డినేటర్లు ప్రమీల, సరిత, అభ్యాసకులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండలంలోని అన్ని గ్రామాల్లో సాక్షర భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 132 మంది అభ్యాసకులు పరీక్షలు రాసినట్లు మండల కోఆర్డినేటర్ సలేంద్ర సోమన్న తెలిపారు. బమ్మెర గ్రామంలో సర్పంచు వంగాల ఎల్లమ్మ పరీక్షలు రాయడం ఇది మూడోసారి అని పేర్కొన్నారు. ఉత్తీర్ణులైన వారికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్) సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో గ్రామ కోఆర్డినేటర్లు బొంకూరి ఉప్పలయ్య, సంధ్య, వెంకటేశ్వర్లు, హైమావతి పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: జాతీయ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షలకు ఉమ్మడి స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో 159 మంది సాక్షర భారత్ అభ్యాసకులు హాజరైనట్లు మండల కో ఆర్డినేటర్ టీవీ రాజేశ్వర్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 170 మంది వయోజనులు ఉండగా అందులో 159 మంది పరీక్షలకు హజరైనట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యాసకులకు 3వ తరగతి పూర్తి చేసినట్లు ధృవీకరణ పత్రాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కాగా ఎన్ఐవోఎస్ పరీక్షలను ఎంసీవో రాజేశ్వర్, ఏపీవో (అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి) పద్మావతి పర్యవేక్షించగా గ్రామ కో ఆర్డినేటర్లు రామానుజాచార్యులు, సంధ్య, ప్రవీణ్‌కుమార్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'భవన నిర్మాణ కార్మికులు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలి'

జనగామ టౌన్: సమస్యల పరిష్కారం కోసం భవన నిర్మాణ రంగాల కార్మికులు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని ఆ సంఘం రాష్ట్రనేతలు పానుగంటి కాలేబు, అల్వాల ఎల్లయ్య పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలో ఆదివారం జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా కార్మిక చైతన్యంతో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ నెల 23న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే సంఘం 14వ వార్షికోత్సవ సభకు జిల్లా నుంచి కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో కొయ్యడ శ్రీనివాస్, కొమురయ్య, మహేందర్, ప్రవీణ్, అబ్రహం, ఏసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

88 యూనిట్లకు లబ్ధిదారులను ఎంపిక చేశాం



శ్రీనివాస్,
ఎంపీడీవో, రఘునాథపల్లి

ప్ర: 2017 -18 సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ కింద ఎన్ని యూనిట్లు మంజూరయ్యాయి?

జ: మొత్తం 88 యూనిట్లు మంజూరయ్యాయి. లబ్ధిదారుల ఎంపిక కోసం 24 గ్రామాల్లో 17, 18, 19వ తేదీల్లో గ్రామసభలు నిర్వహించి 88 మంది లబ్ధిదారులను ఎంపిక చేశాం.

ప్ర: యూనిట్లు ఎన్ని రకాలుగా ఉన్నాయి?

జ: రూ. 5 లక్షల యూనిట్లు ఎనిమిది, 2 లక్షల యూనిట్లు 26, ఒక లక్షా విలువ గల యూనిట్లు 54 మంజూరయ్యాయి.

ప్ర: ఏయేయూనిట్లు మంజూరయ్యాయి?

జ: కిరాణషాపులు, టెంట్‌హౌజ్, డెయిరీ ఫాం, ఇతర వృత్తి సంబంధ పనిముట్ల కోసం రుణాలు మంజూరయ్యాయి.

- రఘునాథపల్లి రూరల్

అద్దెలతో ప్రజాధనం వృథా

● కిరాయి భవనాల్లో ప్రభుత్వకార్యాలయాల నిర్వహణ ● అవస్థలు పడుతున్న సిబ్బంది ● పట్టించుకోని పాలకులు



అద్దె భవనంలో తహసీల్దార్ కార్యాలయం



సొంత భవనం లేని పోలీస్ స్టేషన్

తరిగొప్పుల: మండలకేంద్రంలో పలు ప్రభుత్వ కార్యాలయాలను అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. తహసీల్దార్, మండల వ్యవసాయ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ లతోపాటు మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించకపోవడంతో అరకొర వసతుల మధ్య సిబ్బంది పనులు నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల్లోనే కార్యాలయాలు నిర్వహిస్తుండటంతో సిబ్బంది, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ భవనాలకు వేలాది రూపాయలు అద్దె చెలిస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్నున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం వివిధ అభివృద్ధి పనుల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రం సొంత భవనాలు నిర్మించకపోవడంతో సర్కార్ అనుకున్న లక్ష్యం నీరుకారుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని మంత్రి జూపల్లి కృష్ణారావుకు, ఉన్నతాధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అద్దెభవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి, తమ కష్టాలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

అద్దె భవనాలతో ఇబ్బందులు పడుతున్నాం : బెల్లపు మహేష్



మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నాం. వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు వసతులు సరిగ్గాలేవు. పాలకులు, అధికారులు చొరవ తీసుకుని సొంత భవనాలు నిర్మించి ప్రజల కష్టాలు తొలగించాలి.

సొంత భవనాలు నిర్మించాలి: ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి



మండలకేంద్రంలోని ప్రభుత్వ కార్యాయాలకు సొంత భవనాలు నిర్మించాలి. అద్దె భవనాలకు నెలనెల అద్దె రూపంలో వేలాది రూపాయలు చెల్లిస్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి సొంత భవనాలు నిర్మించాలి.

నేడు జఫర్‌గడ్‌కు కలెక్టర్ రాక

జఫర్‌గడ్: కలెక్టర్ శ్రీదేవసేన నేడు జఫర్‌గడ్ మండలకేంద్రానికి రానున్నట్లు ఎంపీడీవో రవీందర్ తెలిపారు. ఆదివారం మాట్లాడుతూ మండలకేంద్రంలోని ఎల్లమ్మ ఏనెకు విత్తనాలు చల్లే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

బీజేపీ నాయకుడి మృతి

జఫర్‌గడ్: మండలకేంద్రమైన జఫర్‌గడ్ బీజేపీ గ్రామఅధ్యక్షుడు మాడరాజు రాజు (32) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. రాజు కుటుంబసభ్యులను జఫర్‌గడ్ జేఏసీ కన్వీనర్ బానోత్ రాజేశ్‌నాయక్, కోకన్వీనర్ ఎ.భిక్షపతి, ఎస్.వెంకట్రామనర్సయ్య, జట్టి రవి, కుమార్, రాజు, బీజేపీ నియోజవకర్గ ఇన్‌చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు యుగేందర్‌రెడ్డి, మండలఇన్‌చార్జి హరీష్‌కుమార్, మండల అధ్యక్షుడు మధన్‌మోహన్ పరామర్శించారు.

మాజీ కారోబార్ మృతి



పాలకుర్తి: మండలకేంద్రానికి చెందిన బోనగిరి చంద్రయ్య (93) ఆదివారం మృతి చెందారు. పాలకుర్తి గ్రామపంచాయతీలో కారోబార్‌గా 25 సంవత్సరాలు విధులు నిర్వహించి 1990లో పదవీ విరమణ చేశారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి, సర్పంచ్ అంగిడిఅంజమ్మ, మాజీ సర్పంచ్‌లు చిట్యాల రాంచంద్రం, గంగు కృష్ణమూర్తి, ఆంజనేయులు చంద్రయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

8వ వార్డులో మట్టిరోడ్డు పనులు ప్రారంభం

జనగామ టౌన్: జనగామ మునిసిపాలిటీలోని ఎనిమిదోవార్డు పరిధిలో మట్టిరోడ్డునిర్మాణ పనులు ప్రారంభించారు. నాన్ ప్లాన్‌గ్రాంట్ ద్వారా మంజూరైన రూ.6 లక్షల నిధులతో వార్డుపరిధిలోని జూబ్లీగార్డెన్ ప్రాంతంలో మట్టిరోడ్ నిర్మాణం ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్ జక్కుల అనిత, వార్డు నాయకులు జక్కుల వేణు, శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నాగరాజు, కందుల రాజు, ఎంఈ శాంతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

'డీఎస్ఎంఎం జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి'

నర్మెట: ఈనెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో మొదటిసారిగా దళిత్‌శోషణ్ ముక్తి మంచ్ జాతీయ సమావేశాలు జరుగుతాయని కులవివక్ష పోరాట సమితి మండల అధ్యక్షుడు కంతి ప్రవీణ్ తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలో కేవీపీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం సిద్ది లింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్ఎంఎం కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ రాజ్యాంగం-సామాజికన్యాయం అనే అంశంపై మొదటిసారిగా జాతీయసదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేవీపీఎస్ దళితులు, అణగారినవర్గాల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందన్నారు జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ సుఖ్‌దేవ్ థోరాట్ ముఖ్య వక్తగా పాల్గొంటారన్నారు. సదస్సుకు మండలంలోని మేధావులు,ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రమేశ్, కర్ణాకర్, కంతి మహేష్, అనిల్, సుదర్శన్, దయాకర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్‌కు తరలిన ఉపాధ్యాయులు



బహిరంగ సభకు తరలిన ఉపాధ్యాయులు

కొడకండ్ల: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్రస్థాయిలో ఆదివారం శంషాబాద్‌లో నిర్వహించిన బహిరంగసభకు మండలంలోని వివిధసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. మండల కేంద్రం నుంచి టీసీపీఈఏ సభ్యులు వెళ్లారు. నేతి కొండయ్య, కొలిపాక సోమయ్య, ఎస్ అంజయ్య, వేణు, కుంచం రమేశ్, ఉమేశ్, వెంకటాద్రి తదితరులు వెళ్లిన వారిలో ఉన్నారు.

కృష్ణాజిగూడెం గ్రామానికి చేరిన సబ్సిడీ గొర్లు



గొర్రెలను డీసీఎంల నుంచి దింపుతున్న యాదవులు

చిలుపూర్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న సబ్సిడీ గొర్రెలపంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసే గొర్లు ఎట్టకేలకు ఆదివారం కృష్ణాజిగూడెం గ్రామానికి మొదటిసారిగా చేరాయి. కృష్ణాజిగూడెం గ్రామంలో మొదటివిడతలో భాగంగా 129 మందిని ఎంపిక చేశారు. అందులో భాగంగానే మండల పశువైద్యాధికారి కిరణ్‌కుమార్ నేతృత్వంలోని డాక్టర్ల బృందం స్థానిక యాదవ సొసైటీ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా నుంచి నేరుగా 19 మంది లబ్ధిదారులకు గొర్లను కొనుగోలు చేసి గ్రామానికి చేరుకున్నారు. గ్రామానికి చేరిన గొర్రెలను యాదవ సంఘం నాయకులు సాదం నర్సింహులు, సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు, ఎంపీటీసీ ఇస్సాక్, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేష్‌లు డీసీఎంల నుంచి లబ్ధిదారులకు అందించారు. సర్పంచ్ మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు జక్కుల రాజయ్య, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సాంబరాజు, కిరణ్‌రెడ్డి, గట్టయ్య, లచ్చయ్య, ఐలయ్య, వెంకటయ్య, మల్లయ్య, లింగయ్య తదితరులున్నారు.

టీఆర్ఎస్ యూత్ మండల ఇన్‌చార్జిగా నాగరాజుగౌడ్



చిలుపూర్: టీఆర్ఎస్ యువజన విభాగం చిలుపూర్ మండల ఇన్‌చార్జిగా మండలంలోని పల్లగుట్టకు చెందిన చిర్ర నాగరాజు గౌడ్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేతో పాటు తన నియామకానికి సహకరించిన మండల, నియోజకవర్గ నాయకులందరికీ కృతజ్ఞలు తెలిపారు. అలాగే మండలంలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని తెలిపారు. యువజన విభాగం పటిష్ఠతతోనే పార్టీ బలపడుతుందన్నారు.

వీహెచ్ పీ సమ్మేళనానికి తరలిన కార్యకర్తలు



హైదరాబాద్‌కు తరలివెళ్తున్న వీహెచ్‌పీ ప్రతినిధులు

జనగామ టౌన్: హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన వీహెచ్‌పీ భజరంగ్‌దళ్‌శక్తి సమ్మేళానికి జిల్లా నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. జిల్లాకేంద్రం నుంచి తరలివెళ్లే కార్యకర్తలకు వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు మంచాల రవీందర్ స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగర్ అధ్యక్షుడు గంటి రామకృష్ణ, బాలనారాయణ, నర్సింగరావు, అర్జున్, నిఖిల్ తదితరులున్నారు.

‘28న కలెక్టరేట్ల ఎదుట ధర్నా’

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: కస్తూర్బా విద్యాలయాల్లో పనిచేస్తున్న టీచర్లు, సిబ్బందికి సమానపనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 28న జిల్లాకలెక్టరేట్ల ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జి.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఘన్‌పూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కస్తూర్బా ఉద్యోగుల వేతనాలు పెంచాలని ఏడాదిగా పోరాడుతున్నా స్పందన లేదని ఆరోపించారు. సమావేశంలో నాయకులు ఎ.సతీష్, వై.రమేశ్, సుధాకర్, దస్గగిరి, కృష్ణమోహన్, ఓంకార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

భూసార పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలి



కె.జయశ్రీ, ఏఈవో, కొడకండ్ల

ప్ర: మండలంలో మీ క్లస్టర్‌లో ఏయేగ్రామాలున్నాయి?

జ: నా పరిధిలోని క్లస్టర్‌లో ఏడునూతుల, నర్సింగాపురం, రంగాపురం, రేగుల గ్రామాలున్నాయి.

ప్ర: మీ క్లస్టర్‌లోని గ్రామాల్లో మొత్తం మొత్తం భూరికార్డులు ఆన్‌లైన్ చేశారు?

జ: అన్ని రికార్డులు, 1బి సరిగ్గా ఉన్న సర్వేనెంబర్లు 1065 ఉండగా అందులో 760 సరే నెంబర్ల రికార్డులు అప్‌లోడ్ పూర్తయ్యింది. రైతులందరూ సహకరిస్తే మిగతావి త్వరలో పూర్తి చేస్తాం.

ప్ర: రైతులకు మీరిచ్చే సలహా..

జ: భూసారపరీక్షలు చేసుకోవటం వల్ల భూమికి మనం ఏం అందించాలన్న విషయం తెలుస్తుంది. విత్తనశుద్ధి వల్ల రోగ నిరోధక శక్తి పెరిగడమేకాక మంచి దిగుబడి వస్తుంది. డిమాండ్ ఉండే సమయానికి పంట చేతికి వచ్చేలా సరైన ప్రణాళిక పాటిస్తే రైతుకు లాభం.

- కొడకండ్ల

రాజీవ్‌గాంధీ సేవలు శ్లాఘనీయం

- ఘనంగా మాజీ ప్రధాని 73వ జయంతి ఉత్సవాలు
- ఊరూరా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



పాలకుర్తిలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

కొడకండ్ల: భారత మాజీ ప్రధానమంత్రి సేవలు మరిచిపోలేవని కాంగ్రెస్ నాయకులు అభివర్ణించారు. మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు కీసర ఉమ్మేందర్‌రెడ్డి నేతృత్వంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఉమ్మేందర్‌రెడ్డి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, కేకుకట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మండలకేంద్రంలోని పీహెచ్‌సీలోని రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోతి ఉప్పలయ్య, జలగం సోమయ్య, ఎ.సోమయ్య, ఎ.రమేశ్, వలభోజు రమేశ్, మసురం శ్రీనివాస్, పసునూరి మధు, రాజు, ధర్మ, ఎం.సోమనర్సయ్య, నేతి కృష్ణ, బొబ్బిలి, తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా డీసీసీ ప్రధానకార్యదర్శి గండిపెల్లి యాకయ్య ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు సురేష్‌బాబు, ఓడపెల్లి రవీందర్, ధర్మారెడ్డి, ఆకుల రాములు, నీలారపు వేణు, పులిగిళ్ల యాకయ్య, దౌపాటి రవి పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో రాజీవ్ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దేశంలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని ప్రవేశపెట్టి, అమలు చేసిన ఘనత రాజీవ్‌దేనన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, రాపాక అశోక్, సత్యనారాయణ, మాజీఎంపీపీ శ్రీనివాస్, పి.శ్రీనివాస్, కుమార్, పెంటయ్య, సోమేశ్వర్ తదితరులున్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మంద రమేష్, బడితె వీర స్వామి, ఇమ్మడిశెట్టి హరికృష్ణ, కడారి రవి, కొంరెల్లి, రాంమూర్తి, రవిగౌడ్, సృజన్, వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, ఎల్లగౌడ్, మాజీ ఎంపీటీసీ పగిడిపల్లి కృష్ణ, మనోహర్ పాల్గొన్నారు.

24న ‘అంబేద్కర్’లో ప్రవేశాలకు చివరితేదీ

కొడకండ్ల: డాక్టర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు గానూ ఈ నెల 24 చివరితేదీ అని ప్రిన్సిపాల్ ఎస్.ధర్మేంద్ర తెలిపారు. మండలకేంద్రంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ డిగ్రీ రెండు, మూడో సంవత్సరం విద్యార్థులకు కూడా రుసుం చెల్లించడానికి కూడా 24 చివరి తేదీ అని తెలిపారు. మిగతా వివరాలకు ఆసక్తి కలిగిన విద్యార్థులు స్థానిక స్టడీసెంటర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్ సెల్

లింగాలఘణపురం: విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి ఈనెల 21న లింగాలఘణపురం మండలకేంద్రంలో వినియోగదారుల గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్నట్లు టీఎస్‌ఎన్పీడీసీఎల్ ఏఈ రామగిరి మధు తెలిపారు. జనగామ, రఘునాథపల్లి, లింగాలఘణపురం మూడు మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ కృష్ణయ్య హాజరవుతారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

‘డీసీసీబీ రద్దుతో రైతులకు ఇబ్బందులు’

పాలకుర్తి: డీసీసీబీ పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దు చేయడంతో ఉమ్మడి జిల్లా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు అనుముల మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీసీసీబీలో అవినీతి జరిగితే కోర్టు స్టే ఎట్లా ఇచ్చిందని ప్రశ్నించారు. డీసీసీబీలో ప్రత్యేకాధికారి పాలనలో రైతులు అన్ని రకాలరుణాల కోసం తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. సమావేశంలో రాపాక అశోక్, స్యతనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, పోగు శ్రీనివాస్, పెంటయ్య, బిర్రు సోమేశ్వర్, కుమార్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ‘జంగా’ పరామర్శ

కొడకండ్ల: మండలకేంద్రంలో ఇటీవల తొండ సోమయ్య (80) మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి ఆదివారం మృతుడికుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఆయనతోపాటు పార్టీ మండలాధ్యక్షుడు కీసర ఉమ్మేందర్‌రెడ్డి, ఎ.సోమయ్య, ధర్మా, వీరన్న, మసురం శ్రీనివాస్, వలభోజు రమేశ్, ఎం.సోమనర్సయ్య, కృష్ణ, బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్ రైల్వేస్టేషన్‌లో ‘స్వచ్ఛభారత్’



స్వచ్ఛభారత్‌పై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నరైల్వే సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఘన్‌పూర్ మోడల్ రైల్వేస్టేషన్‌లో ఆదివారం స్వచ్ఛరైల్, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని రైల్వే సిబ్బంది ఉత్సాహంగా చేపట్టారు. సికింద్రాబాద్, కాజీపేట జంక్షన్ల నుంచి వచ్చిన 47 మంది సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం అందరినీ ఆకట్టుకుంది. ఉదయం 8 గంటల నుంచి రెండు ప్లాట్‌ఫామ్‌లతో పాటు స్టేషన్‌ఆవరణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమానికి నాయకత్వం వహించిన డివిజినల్ సిగ్నల్, టెలికం ఇంజనీర్ ప్రసాద్ మాట్లాడుతూ 16 నుంచి 31 వరకు రోజుకొక స్టేషన్‌లో స్వచ్ఛభారత్‌ను నిర్వహిస్తున్నామన్నారు. పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు స్వచ్ఛభారత్‌పై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తామన్నారు. ప్రయాణికులు స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్త వేయొద్దన్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై పోలీసుల కసరత్తు



నర్మెట ఊరచెరువును పరిశీలిస్తున్న సీఐ కరీముల్లాఖాన్

లింగాలఘణపురం: గణేశ్ నవరాత్రోత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై జనగామ పోలీసులు కసరత్తును ప్రారంభించారు. ఈ మేరకు లింగాలఘణపురం మండలం నెల్లుట్ల చెరువును ఆదివారం జనగామ రూరల్ సీఐ బొంపల్లి తిరుపతి, లింగాలఘణపురం ఎస్సై సూరం వేణుగోపాల్ సందర్శించారు. చెరువు లోతు, నీటి పరిమాణం, నిమజ్జనానికి అవసరమైన బల్లకట్టు నిర్మాణాలపై కసరత్తును చేపట్టారు.

నర్మెట: వినాయకచవితి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహలను నిమజ్జనం చేసే చెరువులను నర్మెట సీఐ కరీముల్లాఖాన్, ఎస్సై ఇమ్మడి వీరభద్రరావుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడూతూ గణేష్ నవరాత్రుల ప్రారంభం నుంచి నిమజ్జనం అయ్యే వరకు ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు.

‘లీకేజీలు సరి చేయండి’

స్టేషన్‌ఘన్‌పూర్: నీటికలుషితాన్ని నివారిచేందుకు పైపులైన్ లీకులను సరిచేసి రక్షిత మంచినీరు సరఫరా చేయాలని మండలంలోని తాటికొండ మూడో వార్డు ప్రజలు కోరుతున్నారు. వాటర్‌ట్యాంకు నుంచివచ్చే ప్రధానపైపు లీకై పదిహేను రోజులుగా నల్లాల్లో మురికి నీరు వస్తుందన్నారు. పైపు లీకేజీల దగ్గర నీరునిల్వతో తోకపురుగులు, చెత్తాచెదారం చేరి నీటి కలుషితమైతుందన్నారు. ఇప్పటికైనా జీపీ సిబ్బంది స్పందిచాలని వారు కోరుతున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఘన్‌పూర్‌లో ఆదివారం పోచమ్మకు బోనాలు ఘనంగా నిర్వహించారు. ప్రజలంతా ఉత్సాహంగా పోచమ్మకు బోనాలు సమర్పించారు. సర్పంచ్ ఇ.ప్రతాప్, ఈవో బాబురావు ఆధ్వర్యంలో సిబ్బంది బోనాలకు అన్ని ఏర్పాట్లు చేశారు.

‘కళాకారుల సమస్యలు పరిష్కరించాలి’

రఘునాథపల్లి: కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిద్దెపాక సుధాకర్, మునిగల రమేష్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం జరిగిన ప్రజానాట్యమండలి ప్రథమ మహాసభకు సుధాకర్, రమేష్ హాజరై మాట్లాడారు. కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు నెలకు రూ.3 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలఅధ్యక్షుడిగా పి.దేవేందర్, ప్రధానకార్యదర్శిగా ఎ. శంకర్, కోశాధికారిగా సాంబశివ, కమిటీ సభ్యులుగా రాములు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాజమ్మ, ప్రశాంతి, నర్సమ్మ, మల్లయ్య, శ్రీకాంత్, దావీదు, ఉమ తదితరులున్నారు.

మండల ఆటోయూనియన్ కార్యవర్గం ఎన్నిక

రఘునాథపల్లి: మండల ఆటోయూనియన్ కార్యవర్గన్ని జనగామ జిల్లా ఆటోయూనియన్ కన్వీనర్ జేరిపోతుల కుమార్, కోకన్వీనర్లు కర్రెరవి, బొట్ల ప్రసాద్ సమక్షంలో మండల కేంద్రంలోని హైస్కూల్‌లో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన అడ్డూరి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా పి.పరుశరాములు, ఉపాధ్యక్షులుగా కోల సత్యనారాయణ, ఆది లక్ష్మీనారాయణ, కోశాధికారిగా ఇ.సత్యనారాయణ, సహాయకార్యదర్శిగా కుర్ర శ్రీనివాస్, సహాయకోశాధికారిగా డి. పరుశరాములు, కార్యనిర్వహక కార్యదర్శులుగా డి.రాజేందర్, బి.నాగేష్, పి. వీరేందర్, కార్యవర్గసభ్యులుగా పాలనాయక్, మధు, ఆంజనేయులు, యాదగిరి, భాస్కర్, శ్రీనివాస్, సికిందర్, సతీష్, నరేందర్ ఎన్నికయ్యారు.

'ధర్నాను విజయవంతం చేయాలి'

జనగామ ఎడ్యుకేషన్: సీపీఎస్‌ను రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1న కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టే ఉపాధ్యాయ సంఘాల ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్‌పీఎస్ జిల్లా శాఖ పిలుపునిచ్చింది. ఆదివారం జనగామ ప్రభుత్వఉన్నత పాఠశాలలో యూఎస్‌పీఎస్ ధర్నా గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు ఇప్ప రాంరెడ్డి, శ్రీనివాస్ మాట్లాడుతూ పెన్షన్ పాలకుల భిక్ష కాదని అది సమస్త ఉద్యోగుల హక్కు అని అన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారుల ఒత్తిడికి లోనై సీపీఎస్ విధానాన్ని అమలు చేయడం వల్ల 1.20 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో యూపీఎస్ఎఈ నాయకులు రాపాక లక్ష్మణ్, దివాకర్‌రెడ్డి, వెంకన్న, అంజయ్య, నర్సింహులు, కళావతి, యాదయ్య, రాజారెడ్డి, సోమనారాయణ, రాములు, నాగిళ్ల రాజు, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ప్రవేశాలకు గడువు పెంపు

తరిగొప్పుల: మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రవేశానికి ఈ నెల 31 వరకు గడువు పెంచుతున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి గోవిందు రజిత తెలిపారు. మండలానికి నూతనంగా మంజూరయిన కస్తూర్బా పాఠశాలలో ఇంగ్లిష్ మీడియంలో 6, 7 తరగతులకు గాను జిల్లావ్యాప్తంగా అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని ఆమె తెలిపారు. సంబంధిత వివరాలకు స్థానిక కస్తూర్బా పాఠశాలలో సంప్రదించాలన్నారు.

ఎస్సైని సన్మానించిన సిబ్బంది

చిలుపూర్: పంద్రాగస్టు వేడుకల్లో ఉత్తమ అవార్డును పొందిన చిలుపూర్ ఎస్సై కరుణాకర్‌ను స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కానిస్టేబుల్ అంకూస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో విశిష్ట సేవలందించి ప్రత్యేక గుర్తింపు పొందడం ద్వారానే ప్రభుత్వం ఉత్తమ ఎస్సైగా ఎంపిక చేసిందన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు యాకయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ ఎన్నిక

జనగామ ఎడ్యుకేషన్: జిల్లాకేంద్రంలోని ఏకశిల పబ్లిక్ స్కూల్ పేరెంట్స్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.వాసు, ఉపాధ్యక్షుడిగా కాసుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సరోత్తంరెడ్డి, కార్యదర్శి మధుసూధన్, సలహాదారులుగా రంగరాజు ప్రవీణ్, డి.భిక్షపతి ఎన్నికయ్యారు.

'స్వర్ణామృత ప్రాశన' పంపిణీ విజయవంతం


స్వర్ణామృత ప్రాశన మందు పంపిణీ చేస్తున్న కృష్ణమాచార్య సిద్ధాంతి

జనగామ కల్చరల్: జిల్లాకేంద్రంలోని బాణాపురం శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన స్వర్ణామృతప్రాశన మందు పంపిణీ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. వికాసతరంగిణి ఆధ్వర్యంలో ప్రతి నెల పుష్యమి నక్షత్రాన ఈ మందును పంపిణీ చేస్తామన్నారు. నాలుగు రోజుల పిల్లల నుంచి 16 సంవత్సరాల పిల్లల వరకు ఈ మందును వేసుకోవచ్చని, ఈ మందు వల్ల అనేక లాభాలున్నాయని ఆలయ ప్రధానార్చకుడు కృష్ణమాచార్య సిద్ధాంతి తెలిపారు.

చినుకు రాలినా.. చింత తీరదాయె..

ముసుర్లతో నిండని చెరువులు, కుంటలు


చుక్కనీరు చేరని తాటికొండ వల్లభరాయని చెరువు

స్టేషన్‌ఘన్‌పూర్: నెల రోజుల విరామం తర్వాత రెండ్రోజులుగా ఎడతెరిపిలేకుండా పడుతున్న ముసుర్లతో స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో కుంటలు, చెరువుల్లోకి నీరు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆగస్టులో 318.1 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 188.0 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. తాటికొండలోని వల్లభరాయని చెరువు, మీదికొండ వచ్చరాయని చెరువు, రెడ్డికుంట, కొత్తపల్లిలోని గడ్డంకుంట, ముసుర్లకుంట, రాఘవాపూర్ పెద్ద చెరువులోకి ఇప్పటికీ వర్షపు నీరు చేరలేదు. నమిలిగొండ పెద్ద చెరువులోకి పావుల వంతు నీళ్లు కూడా రాలేదు. అల్పపీడనప్రభావంతో వరుస ముసుర్లు తప్ప సరైన వర్షాలు లేక చెరువులు, కుంటలు ఎక్కడా సరిగ్గా నిండలేదు.


దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 3


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదుపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.


మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.


మీనరాశి:(ఫిబ్రవరి19 మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గీతన్నకు 'గిరక' ప్రదాయిని

- కుండ నిండా కల్లు..గిరాకీ ఫుల్లు
- అరుదైన వృక్షజాతితో గీతకార్మికులకు ఉపాధి
- పవిత్ర వృక్షంగా ప్రసిద్ధి

పాలకుర్తి : గ్రామీణ ప్రాంతాల్లో కల్లుకు మంచి డిమాండ్ ఉంటుంది. ఆయుర్వేద, ఔషధ గుణాలు కలిగిన కల్లును తాగేందుకు పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రతీ ఒక్కరు ఆసక్తి చూపిస్తారు. తాటి, ఈత చెట్ల కల్లు అన్ని వేళలా సమృద్ధిగా పారదు. ఆ కొరత తీర్చేందుకు కొత్త రకం వృక్షజాతి విస్తృత ప్రాచుర్యంలోకి వచ్చింది. దానిపేరే గిరక తాటి చెట్టు. గీత కార్మికుడికి చేతి నిండా పని, కుండ నిండా కల్లు దొరికేందుకు ఈ చెట్టు ఎంతగానో తోడ్పడుతున్నది. ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వీటి ఆనవాళ్లు ఉన్నాయి. ఆ చెట్లను అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి చేసి అన్ని వేళల్లో కల్లును పొందేందుకు గీత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు స్వంత ఖర్చుతో మూడు లారీల గిరక తాటి మొక్కలను తెప్పించి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తున్నారు. ఆయనకు ఆబ్కారీ శాఖ తోడ్పాటునందిస్తోంది.

పవిత్రతతోనే చెట్టు వద్దకు వెళ్లాలి

పవిత్రతే గిరక చెట్లుకు ప్రధాన నియమంగా పేర్కొనవచ్చు. అనాదిగా చెట్టు పెంచే సమయం నుంచి కల్లు గీసే వరకు గీతకార్మికులు స్నానం చేసి, త్రికరణ శుద్ధితో పూజ చేయాలి. ఆ తర్వాతనే చెట్టునుంచి కల్లు తీసేందుకు ఉపక్రమించాలి. చెట్టుకు నీటిని పోసి పూజ చేయడం జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతోంది.

హరితహారంలో గిరక తాటి మొక్కల పంపిణీ

హరితహారం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో గీతకార్మికులకు



పాలకుర్తిలో కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు గిరక తాటి మొక్కలు నాటుతున్న దృశ్యం (ఫైల్)

గిరక చెట్లను అందజేస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవతో రాజమండ్రి నుంచి తెప్పించిన ఈ మొక్కలను గీతకార్మికులకే కాకుండా వ్యవసాయ కమతాలు, ఇంటి పరిసరాల్లో నాటుకుంటున్నారు. ఇంటి ఎదుట అలంకరణకు సైతం గిరక చెట్లును ఉపయోగపడనుంది.

గిరక కల్లులో పుష్కలంగా ఔషధ గుణాలు...

గిరక చెట్టు నుంచి వచ్చే నీరా (కల్లు)లో ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. పుష్కలంగా ఆయుర్వేద గుణాలు ఈ చెట్టు కల్లులో లభ్యమవుతాయి. జలుబు, ఫ్లూ, దగ్గును తగ్గించడంలో ఉపయోగ కారిగా ఉంటుంది. చెట్టు నుంచి తీసిన గిరక నీరాలో విటమిన్-బి సమృద్ధిగా లభిస్తుంది. శరీరంలో ఉష్ణాన్ని తగ్గిస్తుంది. క్యాన్సర్ తొలదశలో ఈ కల్లును సేవిస్తే నయమవుతుందని ఆయుర్వేద వైద్యులు తెలుపుతున్నారు. అలాగే సంతాన సాఫల్యతకు, శుక్ర కణాల వృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని ప్రచారంలో ఉంది.

గీతకార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకే...

- ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు



గీతకార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాజమండ్రి నుంచి మూడు లారీల గిరక తాటి మొక్కలను కొనుగోలు చేసి తెచ్చాం. వాటిని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తాం. ముఖ్యంగా ఒక్క గిరక తాటి చెట్టు 80 సీసాల కల్లు పారుతుంది. దీంతో గీతాకార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆశిస్తున్నాను.

నియమ, నిష్టలు పాటించాలి

- కారుపోతుల దర్గయ్య, చెన్నూరు



ప్రభుత్వం హరిత హారంలో భాగంగా చెన్నూరు గ్రామంలో పంపిణీ చేసిన గిరక తాటి మొక్కలను పెరగాలంటే నియమ నిష్టలు పాటించాలి. తులసి చెట్టుకు పూజ చేస్తున్నట్లుగానే ఈ చెట్లకు కూడా పరిశుభ్రంగా ఉంటేనే చెట్టు వద్దకు వెళ్లాలి.

ఆర్థిక ప్రగతి సాధించాలి

- కారుపోతుల వెంకటయ్య, చెన్నూరు



గీతకార్మికులు ఆర్థికాభివృద్ధి చెందేందుకే ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు గిరక మొక్కలను పంపిణీ చేశారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలోని నర్సంపేట పాకాలలో ఉండే గిరక చెట్టు ఇక్కడ పెంచడం శుభపరిణామం. భవిష్యత్‌లో గిరకవనాలతో గీతకార్మికులకు ఆర్థికంగా, సేవించేవారికి ఆరోగ్యాన్ని పంచుతుందనడంలో సందేహం లేదు.

డీడబ్ల్యూవో పద్మజారమణకు ఘనసత్కారం



పద్మజారమణను సన్మానిస్తున్న గ్రామస్థులు, జిల్లా వాసులు

- రాష్ట్రస్థాయి అవార్డు రావడం
- జిల్లాకే గర్వకారణం
- సన్మానసభలో కొనియాడిన వక్తలు

జనగామ ఎడ్యుకేషన్: పేద ప్రజలకు సేవ చేయడమే మా లక్ష్యమని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి పద్మజారమణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో హైకోర్టు న్యాయవాది బల్ల రవీంద్రనాథ్, ఇరిగేషన్ ఇంజనీర్ బల్ల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంప్లాయిస్ ఇన్సెంటివ్ అవార్డ్ గ్రహీత జిల్లా సంక్షేమ అభివృద్ధి అధికారి పద్మజారమణకు జనగామ జిల్లా వాసులు, కట్కూర్ గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పేదలకు సేవలందించడం గొప్ప సేవాదృక్పథమన్నారు. జిల్లాసంక్షేమ శాఖకు రాష్ట్ర స్థాయి అవార్డ్ రావడం సంతోష కరమన్నారు. కాంగ్రెస్ నాయకుడు మల్లా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అవార్డు రావడం జిల్లాకే గర్వకారణమన్నారు. అనంతరం పద్మజారమణ మాట్లాడుతూ జిల్లాలోని పేద ప్రజలకు సేవ చేయడంలో శిశు సంక్షేమ శాఖ ఎల్లవేళల కృషి చేస్తోందన్నారు. అనాథలు, పేదలు, దివ్యాంగులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్, ఎల్లయ్య, బాలయ్య, దామోదర్, సత్తయ్య, రవి, వరిగంటి శ్రీనివాస్, ప్రభాకర్, వెంకటయ్య, పాల్గొన్నారు.

రూ.10 నాణెములను తిరస్కరిస్తున్న అధికారులు



నాణెములతో ఆందోళన చేస్తున్న విద్యుత్ వినియోగదారుడు

తరిగొప్పుల: విద్యుత్ బిల్లుల చెల్లింపులో రూ.10 నాణెములు తిరస్కరించడంతో విద్యుత్ వినియోగదారులు నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని అంకూషాపూర్ గ్రామంలో వినియోగదారులు బిల్‌కలెక్టర్ రాజయ్య వద్దకు బిల్లుల చెల్లింపుకోసం పదిరూపాయల నాణెములు తీసుకురాగా ఆయన తిరస్కరించారు. దీంతో వినియోగదారులు తిరస్కరించిన నాణెములతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బ్యాంకుల్లో నగదు విత్‌డ్రా చేసుకోవడానికి వెళ్తే అక్కడ బ్యాంక్ అధికారులు ప్రతీ పదివేల రూపాయలకుగాను పదిశాతం పదిరూపాయల నాణెములు ఇస్తున్నారన్నారు. పది నెలలు చెల్లనప్పుడు బ్యాంకువారు ఎందుకిస్తున్నారని ప్రశ్నించారు. బ్యాంకులిచ్చిన పదిరూపాయల నాణెములను అధికారులు తిరస్కరించడం తగదన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గం చూపాలని వారు కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు, స్థానిక ఎంపీటీసీ నూకల కృష్ణమూర్తి, సర్పంచ్ భిక్షపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జేసీ

మల్యాల : జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్ వనజాదేవి ఆదివారం జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీస్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయ అధికారులు జేసీని సత్కరించారు. కార్యక్రమంలో జమున, శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

'గర్భస్రావ ఘటనలో నాని ఆస్పత్రికి సంబంధం లేదు'

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో మహిళ గర్భస్రావ ఘటనలో నాని పిల్లల ఆస్పత్రికి ఎలాంటి సంబంధం లేదని ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, గోపాల్‌రెడ్డి, డాక్టర్ లవకుమార్‌రెడ్డి తెలిపారు. బాధిత గర్భిణీకి ఈ ఆస్పత్రిలో ఎలాంటి వైద్యం చేయలేదని, ఆస్పత్రి వైద్యులకు, సిబ్బందికి గాని ఈ విషయంలో ఎలాంటి ప్రమేయం లేదని స్పష్టం చేశారు.

వివాహితపై అత్యాచార యత్నం

రఘునాథపల్లి రూరల్: మండలంలోని చెర్ల తండాకు చెందిన ఓ వివాహితపై అదే గ్రామానికి చెందిన గుగులోతు గోపి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాధిత మహిళ శనివారం ఆరు బయట ఉన్న మూత్రశాలకు వెళ్లి తిరిగి వస్తుండగా గోపి ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించాడు. గ్రామస్థులు పంచాయితీ ఏర్పాటు చేసి మాట్లాడుతుండగా గోపి కుటుంబ సభ్యులు బాధిత మహిళ కుటుంబ సభ్యులపై దాడి చేసి కొట్టారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆహ్లాదపరుస్తున్న బొగత జలపాతం



జలపాతం వద్ద పర్యాటకుల సందడి

వాజేడు : మండలంలోని చీకుపల్లి అటవీప్రాంతంలో గల బొగత జలపాతం అందాలు పర్యాటకులను ఫిదా చేస్తున్నాయి. నయాగారకు ఏమాత్రం తీసిపోనివిధంగా జలపాతం జలధారలు ఎగసిపడుతున్నాయి. ప్రకృతి ప్రేమికులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. 50 అడుగుల ఎత్తు నుంచి జలధారలు దూకుతుంటే ఆ అందాలను చూసేందుకు ఎవరైనా క్యూ కట్టాల్సిందే. బొగత అందాలను చూసేందుకు పర్యాటకులు వేలసంఖ్యలో తరలివస్తున్నారు. శని, ఆదివారాల్లో సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంది. వారాంతంలో రాష్ట్రంలో పలు పట్టణాల నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు జలపాతం అందాలను వీక్షిస్తున్నారు. ఆదివారం జలపాతం అందాలను 6వేల మంది వీక్షించి ఉంటారని అంచనా. జలపాతాన్ని చూసేందుకు సందర్శకుల తాకిడి పెరిగింది. బంధువులు, స్నేహితులతో కలిసి జలపాతం పరిసర ప్రాంతాలలో సందడి చేస్తూ ఆనందిస్తున్నారు. పర్యాటకుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం కిక్కిరిసిపోయింది.



పండుటాకుల గుండె గోడు

మానవత్వం మంటగలుస్తోంది. వృద్ధాప్య దశలో తల్లిదండ్రులను పట్టించుకోని ప్రబుద్ధులను చూస్తుంటే.. దీన్ని కంప్యూటర్ యుగం అనాలా? కలికాలం అనాలా అనే ప్రశ్న తలెత్తుతోంది. అల్లారుముద్దుగా పెంచి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను ముసలితనంలో ఈసడించుకుంటున్నారు పలువురు కుమారులు. నైతిక విలువలకు నీళ్లు వదిలిన ఇటువంటి వారు.. వారి వృద్ధాప్యంలోనూ ఇలాంటి అనుభవాన్నే ఎదుర్కోవాల్సి వచ్చే అవకాశాలు లేకపోలేదు. నేడు వృద్ధుల దినోత్సవం సందర్భంగా కథనమిది.

- వృద్ధ తల్లిదండ్రులను ఈసడించుకుంటున్న పుత్రరత్నాలు
- కన్నవారిపై కనికరం కరువు • శాపంగా మారుతున్న వృద్ధాప్యం
- గతి తప్పుతున్న నైతిక విలువలు • నేడు వృద్ధుల దినోత్సవం

లింగాలఘణపురం(జనగామ జిల్లా)

వృద్ధాప్యంలో చాలమందికి ఆత్మీయ స్పర్శ కరువవుతోంది. మంచాన పడ్డ అనేక మంది వృద్ధతల్లిదండ్రులు చావుకోసం నిత్యం శతకోటి దేవుళ్లకు మొక్కుకుంటున్నారు. ఫ్యాషన్ మోజులో పట్టణీకరణ జీవితానికి అలవాటు పడ్డ అనేక మంది నేటితరపు కుర్రాళ్లు తమ వృద్ధతల్లిదండ్రులను పల్లెటూరిలో పాడుబడ్డ పాతగూటిలో ఒంటరిగా వదిలేస్తున్నారు. పట్నం సోకులే జీవితంగా కాలం గడిపేస్తున్నారు. నైతిక విలువలు సమాజంలో రోజురోజుకు పతనమవుతున్న తీరుకు నిదర్శనమిది.

అదొక్కటే 'ఆసరా'..

వేలాది మంది వృద్ధ తల్లిదండ్రులకు ప్రభుత్వం ఇచ్చే రూ.1000 ఆసరా పింఛనే ఆధారంగా మారింది. కోట్లకు పడగలెత్తిన కొడుకులు తమ విలాసాల కోసం ఇష్టారాజ్యంగా ఖర్చుపెట్టడంలో వెనుకాడకపోవడం సహజమే. అయితే అదే చేతులతో కన్న తల్లిదండ్రులకు బుక్కెడు బువ్వను ప్రేమతో అందించేందుకు ముందుకురావడం లేదు. దీంతో చాలామంది మలివయసు కన్నీటిమయం అవుతోంది. ఈ తరుణంలో సర్కారు అందిస్తున్న ఆసరా పింఛన్ ఎంతో ఉపయోగపడుతోంది.

స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి..

తాము రెక్కలుముక్కలు చేసి కూడబెట్టిన ఆస్తిపాస్తులను వంశోద్ధారకులకు పంచిస్తే.. జల్సాలు చేస్తున్నారు. కన్నవారిని అనాథ శరణాలయాల్లో వదిలేస్తున్నారు. ఇద్దరు ముగ్గురు కొడుకులు కలిగిన వృద్ధులకు బుక్కెడు బువ్వ పెట్టే విషయంలో అన్నదమ్ముల గొడవలు జరుగుతున్న వైనాలు తరుచూ వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది తల్లిదండ్రులను నడివీధిలో బిచ్చగాళ్లగా వదిలేస్తున్నారు.. ఉన్న ఊరిని వదులుకోలేక కడుపు మంటను ఓర్చుకోలేక జిల్లాలో కొంతమంది వృద్ధతల్లిదండ్రులు సాహసించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వృద్ధుల కొడుకులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తూ భోజనం పెట్టే ఏర్పాట్లను చూస్తున్నారు.

కౌన్సెలింగ్ నిర్వహించినం

మండలంలో ఎంతో మంది వృద్ధులు తమను కొడుకులు ఆదరించడంలేదని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నరు. తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ చేసి గాడిలో పెడుతున్నాం. కన్నవారి పోషణ బాధ్యతను వివరిస్తున్నాం. నైతిక విలువలతో ప్రతీ కుమారుడు తల్లిదండ్రులను పోషించాల్సిన అవసరం ఉంది.

- సూరం వేణుగోపాల్, ఎస్సై, లింగాలఘణపురం



కుమారుల నుంచి వసూలుచేసిన డబ్బును వృద్ధురాలికి అందజేస్తున్న పాలకుర్తి ఎస్సై వెంకటేశ్వర్లు(ఫైల్)

పోలీసులే న్యాయం చేసిండ్రు..

నేను వృద్ధాప్యంతో అలమటిస్తున్నాను. నన్ను ఎవ్వరూ పట్టించుకోలేదు. నా ఇద్దరు కుమారుల్లో పెద్దోడు చనిపోయాడు. చిన్నోడితోపాటు పెద్ద కోడలు కొంతకాలం పోషణ బాధ్యతలు చూసుకున్నారు. తర్వాత నా ఆకలి బాధలు పట్టించుకునేందుకు ఎవ్వరు కూడా ముందుకురాలేదు. దీంతో నేను పాలకుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. ఎస్సై నా బాధను అర్థం చేసుకుని పెద్ద కోడలు, చిన్న కుమారుడిని పిలిపించి మాట్లాడిండు. వాళ్లను ఒప్పించి ఇద్దరి దగ్గర లక్షరూపాయలు వసూలు చేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించాడు. ఆ డబ్బులపై వచ్చే మిత్తితో పాటుగా ఆసరా పింఛన్‌తో బతుకును వెళ్లదీస్తున్నా.

- మామిండ్ల సోమక్క, అయ్యంగారిపల్లి, పాలకుర్తి మండలం



"తల్లిదండ్రులను ప్రేమించలేనివారు ఎన్ని పూజలు చేసినా వ్యర్థమే - మహాత్మాగాంధీ





విలేజి కేసముద్రం వివేకవర్ధిని హైస్కూల్లో విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు(ఫైల్)

మట్టి గణపతికే జై

- ఖర్చు తక్కువ.. ప్రకృతికి మక్కువ..
- రంగురంగుల విగ్రహాల్లోని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అనర్థాలు
- జలవనరులు, ప్రజారోగ్యానికి పొంచి ఉన్న ముప్పు
- మట్టి విగ్రహాల ప్రతిష్ఠతో ఆదర్శంగా నిలుస్తున్న పలువురు

సర్వత్రా వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు మొదలయ్యాయి. వీధివీధినా మండపాల ఏర్పాటులో భక్తజనం నిమగ్నమయ్యారు. విగ్రహాల తయారీదారులు భిన్న ఆకారాల్లో వినాయక ప్రతిమలను ముస్తాబు చేసి, విక్రయాలకు సిద్ధంగా ఉంచారు. రంగు,రంగులతో మిరమిట్లు గొలిపే గణేషుడి విగ్రహాలు ఓవైపు.. మట్టి పరిమళంతో సహజసిద్ధత్వాన్ని ప్రతిబింబించే ప్రతిమలు మరోవైపు! భక్తిభావం, సామాజిక బాధ్యతలకు సమప్రాధాన్యమిస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే దిశగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గణేష్ మండపాల నిర్వాహకులు చొరవచూపాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణకు నడుంబిగించాలి.

ఓ సిటీ(వరంగల్ అర్బన్ జిల్లా)/ కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా)

రంగురంగుల వినాయక విగ్రహాల కన్న మట్టివినాయక విగ్రహాల ప్రతిష్ఠ మిన్న అని ఎందుకంటున్నారు? అనే ప్రశ్న చాలామందికి ఎదురై ఉండొచ్చు. ఈ ప్రశ్నకు జవాబు తెలుసుకోవాలంటే ప్రతీ ఒక్కరు 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'(పీఓపీ) అనే రసాయనం గురించి తెలుసుకోవాల్సిందే. దీన్ని రంగురంగుల వినాయక విగ్రహాల తయారీలో వాడుతుంటారు. కాలుష్య కారకమైన ఈ కెమికల్‌ను 150 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద జిప్సంను వేడి చేసి తయారుచేస్తారు. వినాయక విగ్రహాల తయారీతో పాటు భవన నిర్మాణ పనుల్లో, విరిగిన ఎముకలను అతికించేందుకు పీఓపీని వినియోగిస్తారు. రంగుల వినాయక విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసిన అనంతరం అక్కడి నీటిలోని ఆక్సీజన్ స్థాయి గణనీయంగా తగ్గిపోతుంది.

చెరువులు, కుంటలకు కాలుష్యకాటు..

కలర్‌ఫుల్ విగ్రహాల తయారీలో వాడే రంగుల్లోని క్యాల్షియం, మెగ్నీషియం, సిలికాన్ వంటి భార లోహాలతోపాటు లెడ్, పాదరసం వంటి రసాయనాలు చెరువు నీటిలో కలుస్తాయి. వెరసి నీటిలో ఆక్సీజన్ లభ్యత తగ్గిపోయి ఊపిరాడక నీటివనరుల్లో ఉండే చేపలు, మొక్కలు, ఇతరత్రా చిన్నాచితక జీవరాశులు చనిపోతాయి. ఆయా చెరువులు, కుంటల్లోని నీటిని తాగినవారు అనారోగ్యానికి గురవుతారు. గుండెజబ్బులు, రక్తం, శ్వాసకోశ, చర్మ వ్యాధులు, కిడ్నీ సమస్యలు, నాడీ వ్యవస్థకు సంబంధించిన బలహీనతలు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉంటాయి. అంతేకాదు చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసిన అనంతరం రంగుల విగ్రహాలు కరిగిపోవడానికి ఎక్కువ సమయమే పడుతుంది. కరిగిపోయిన అనంతరం రంగుల నుంచి వెలువడే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చెరువులు, కుంటల అడుగు భాగంలో చేరి, నీటిని భూమిలోకి ఇంకకుండా నిలువరిస్తుంది. తద్వారా నీళ్లన్నీ కాలుష్య మయం అవుతాయి.

మట్టి ప్రతిమలు ఎందుకు మేలంటే..

- వాస్తవానికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకం గత కొన్ని దశాబ్దాలుగా మాత్రమే జరుగుతోంది. అంతకుముందు వందల ఏళ్లుగా వినాయక చవితి ఉత్సవాలకు భక్తులు వినియోగించినవి మట్టి వినాయక విగ్రహాలే.
- గతంలో ఎంత భారీ విగ్రహాన్నైనా రేగడి మట్టి, ఎర్రమట్టి, బంక మట్టి, గడ్డి, కర్రలు, ఇతరత్రా పర్యావరణహితమైన సామగ్రితో నిష్టగా తయారుచేసేవారు. సంప్రదాయ రంగులనే ప్రతిమలకు అద్దేవారు.
- మట్టి వినాయక విగ్రహాలు నీళ్లలో త్వరగా కరుగుతాయి.
- విగ్రహాలతో పాటు నీళ్లలో కలిపే 21 రకాల పత్రాల్లో ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి జల వనరుల నీటిని మరింత పవిత్రం చేస్తాయి. చెరువులు, కుంటల్లో ఉండే క్రిమికీటకాలను నశింపజేస్తాయి.
- కొన్ని దశాబ్దాల క్రితం విగ్రహాల మన్నిక, నాణ్యతలను సాకుగా చూపుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వాడకంతో గణేష్ విగ్రహాల తయారీ మొదలైంది. రంగులతో వినాయక విగ్రహాల తయారీలో అభ్యంతరమేమీ లేకున్నప్పటికీ, వాటిలో ఉండే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తరహా రసాయనాలతోనే పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ముప్పు పొంచి ఉంది.

నిపుణులైన కళాకారులున్నా కూడా....

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కుమ్మరులది మట్టి విగ్రహాల తయారీలో అందెవేసిన చేయి. గతంలో వీరికి వినాయక ఉత్సవాలు వస్తే చేతినిండా పని ఉండేది. తగిన ఆదాయం సమకూరేది. రంగురంగుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు ప్రజాదరణ పెరిగినప్పటి నుంచి కుమ్మరులకు పనిదొరకడం గగనమైంది. పశ్చిమ బంగ, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహ తయారీనిపుణులుకు గిరాకీ పెరిగింది. కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు , పర్యావరణ ప్రేమికులు ఏటా మట్టి వినాయక విగ్రహాల తయారీకే ఆర్డర్లు ఇస్తూ హరిత గణపయ్యకే జై కొడుతున్నారు.

పదేళ్లుగా మట్టి విగ్రహాలే ప్రతిష్ఠిస్తున్నాం



నాకు విద్యార్థి దశ నుంచి కళలంటే ఇష్టం. పాఠశాలలో ఉన్న సమయంలో వినాయక విగ్రహం కొనేందుకు డబ్బులు లేకపోవడంతో మట్టివి తయారు చేసే వాణ్ని. దీనివల్ల ఖర్చు కలిసొస్తోంది. ఇవే విగ్రహాలు పర్యావరణానికి మేలు చేస్తాయని ఉపాధ్యాయులు చెబుతోంటే అలాగే పదేళ్లుగా ఏటా తయారు చేస్తున్నా. తొలిసారి మట్టితో, గతేడాది పేపర్‌తో తయారు చేయగా ఈసారి కొంత మట్టి, గడ్డిలను కలిపివాడుతూ 7 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని రూపొందిస్తున్నా.

- కొండ నరేష్, ప్రైవేట్ టీచర్, రాజోలు, కురవి మండలం

హాస్టల్లో మట్టి ప్రతిమలే ప్రతిష్ఠిస్తాం



మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదు. మేము ఐదేళ్లుగా ఏటా మా హాస్టల్లో మట్టి విగ్రహాన్నే ఏర్పాటు చేస్తున్నాం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి నష్టం జరుగుతుందని మా విజ్ఞాన శాస్త్రం ఉపాధ్యాయులు బోధించారు. వారి ప్రోత్సాహంతోనే మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నాం.

- బానోత్ వసంత, 10వ తరగతి, టీడబ్ల్యూఆర్ఎస్, కొత్తగూడ


ఉచితంగా పంపిణీ చేస్తున్నాం



ఏటా వినాయక చవితికి ఒక రోజు ముందు వాసవి మిత్రమండలి, వాసవి క్లబ్ గ్రేటర్ కేసముద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఇళ్లలో ఏర్పాటు చేసుకునేందుకు మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. గతేడాది 400 మట్టి విగ్రహాలను స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో తయారు చేయించి ప్రజలకు అందించాం. చిన్న విగ్రహాలు సైతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేస్తున్నందున పర్యావరణాన్ని కాపాడేందుకు మేం మట్టి విగ్రహాలను అందజేస్తున్నాం. జల కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలి.

- మడూరి దినేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు, కేసముద్రం

ఐదో తరగతి నుంచి మట్టి విగ్రహాలే..



ఐదో తరగతి నుంచి మట్టి విగ్రహాలను ఏటా మేమే తయారు చేసుకుంటున్నాం. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ఉపయోగించడం వల్ల మనమే నష్టపోతాం. విగ్రహాలను నిమజ్జనం చేస్తే చెరువులు, కుంటల్లోని జీవరాశులన్నీ చనిపోతాయి. మట్టి విగ్రహాల వల్ల ఎలాంటి హాని ఉండదు. ఏడు రోజుల పాటు పూజలు నిర్వహించి సమీపంలోని గుంజేడు వాగులో నిమజ్జనం చేస్తున్నాం.

- ఈసాల లయ, 10వతరగతి, టీడబ్ల్యూఆర్ఎస్, కొత్తగూడ

హక్కుల కోసం కొందరు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తుంటే నియంత్రించేవారు పోలీసులు.. అటువంటి ఖాకీలే తమకు అన్యాయం జరుగుతోందనే భావనకు లోనైతే పరిస్థితి ఏంటి? రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వానికి, పోలీసు శాఖకు వరంగల్ ఐదో జోన్ పరిధిలోని కొందరు పోలీసులే సవాల్ విసురుతున్నారు. ఎంతోమంది జూనియర్లు తమ కళ్లెదుటే పదోన్నతులు పొంది అడిషనల్ ఎస్పీ, నాన్ క్యాడర్ ఎస్పీలవుతుంటే.. తాము మాత్రం సీఐలుగానే ఉండాలా? అని ప్రశ్నిస్తున్నారు 1991 బ్యాచ్ ఎస్సైలు. తమలో చాలామంది సీఐలకు ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పదోన్నతులిచ్చి ఇప్పటికీ జీవో జారీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సర్కారు దృష్టికి తమ ఆవేదనను తీసుకెళ్లే ప్రయత్నాలకు పదునుపెట్టారు.. అవసరమైతే సామూహిక సెలవుల్లో వెళ్లాలని వారు భావిస్తున్నారు. వివరాలివీ..



వరంగల్ రేంజ్ సీఐల అంతర్మథనం

- తమ భవితవ్యాన్ని తేల్చాలని అధికారులకు మొర
- పదోన్నతుల వ్యవహారంలో నాన్చుడు వైఖరిపై అసంతృప్తి
- సామూహిక సెలవులకు సిద్ధం..?
- పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

వరంగల్ అర్బన్ క్రైం

వారంతా 1991 బ్యాచ్‌లో ఎస్సైలుగా నియమితులయ్యారు. నేటికీ ఒకే ఒక్క మెట్టెక్కి సీఐలుగానే ఉండిపోయారు... రిటైర్మెంటుకు దగ్గరవుతున్నా ప్రమోషన్ రాకపోవడంతో కుమిలిపోతున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ చూసినా నక్సలైట్ల ప్రాబల్యం ఉన్నా వారిని నియంత్రించేందుకు ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వర్తించారు. ఒక్కో నక్సలైట్ తలకు వెలకట్టి ఆగ్జిలరీ ప్రమోషన్‌లు ఇస్తామని ఉపయోగించుకున్న నాటి, నేటి ప్రభుత్వాలు మాట తప్పాయంటున్నారు ఈ బ్యాచ్ పోలీసు అధికారులు. ఈవిషయంలో ప్రభుత్వంతో న్యాయపోరాటం చేస్తామంటున్నారు. విధులు కొనసాగలేమంటూ, సామూహిక సెలవుపై వెళ్లేందుకు వారు సిద్ధమవుతున్నట్లు సమాచారం. కాగా 1991 బ్యాచ్‌లో ఎస్సైలుగా నియమితులై ప్రస్తుతం సీఐ హోదాలో ఉన్నవారంతా తమకు జరిగిన అన్యాయంపై శనివారం హైదరాబాద్‌లోని పలువురు ఉన్నతాధికారులను కలిసి మొరపెట్టుకున్నట్టు తెలుస్తోంది.

అసలు జరిగిందేమిటంటే..

రాష్ట్ర పోలీసు శాఖలో వరంగల్ రేంజ్, గుంటూరు, హైదరాబాద్ రేంజ్‌ల నుంచి 1991 బ్యాచ్‌లో రెండు రాష్ట్రాల్లో కలుపుకుని 400 మంది ఎస్ఐలుగా శిక్షణ పొందారు. కానీ వారితో శిక్షణ పొందిన హైదరాబాద్, గుంటూరు, వైజాగ్, కర్నూల్ రేంజ్‌లలో పని చేసిన అప్పటి ఎస్ఐలు డీఎస్పీలు, అడిషనల్ ఎస్పీల స్థాయిలో పదోన్నతులు పొందారు. తమతో మాత్రం వెట్టిచాకిరీ చేయించుకుని పోలీసు శాఖ మొండిచెయ్యి చూపిస్తోందని వరంగల్ రేంజ్ పరిధిలో 1991 బ్యాచ్‌లో ఎంపికైన పోలీసు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నక్సలైట్ ప్రాబల్యం అధికంగా ఉన్న ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గత 27 ఏళ్లుగా పనిచేసినా.. ఒక్క ప్రమోషన్ రాకపోవడం తమను కలచివేస్తోందంటున్నారు వారంతా. ఈనేపథ్యంలో వరంగల్ ఐదో జోన్‌లో గతంలో ఉన్న పాత కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన సీఐలంతా మూకుమ్మడిగా నిరసన స్వరాన్ని వినిపించాలని భావిస్తున్నారు.

వాళ్లకు పదోన్నతులిచ్చారు.. మమ్మల్ని పక్కకు పెట్టారు

గతంలో వరంగల్ రేంజ్ పరిధిలో పని చేసిన పోలీసు ఉన్నతాధికారులు ఆంధ్ర ప్రాంత అధికారులకు తొత్తులుగా మారారని సీఐలు ఆరోపిస్తున్నారు. ఇక్కడి వెకెన్సీలను ఆంధ్రకు తరలించి కుట్రచేసి అక్కడి వారికి పదోన్నతులు ఇచ్చారని చెబుతున్నా రు. ఉన్నతాధికారుల వద్ద పనిచేసిన కొందరు పోలీస్ అధికారులు చేసిన తప్పిదమే తమపాలిట శాపంగా మారిందంటున్నారు. హోంమంత్రి వ ద్ద పనిచేసే ఓ పోలీసు అధికారి పోలీసు శాఖలో కలకలం రేపుతున్నా ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు ఎందుకు కళ్లు తెరవడం లేదని మండిపడుతున్నారు. తమ కు జరిగిన అన్యాయం గురించి వరంగల్ రేంజ్‌లో గతంలో పని చేసిన డీఐజీ కాంతారావు, అధికారులకు లిఖిత పూర్వకంగా విన్నవించినా, ఇప్పటిదాకా స్పందన రాలేదన్నారు.

పలువురు అధికారుల ఫోన్‌లు స్విచ్ ఆఫ్..

డీఎస్పీ పదోన్నతుల విషయంలో మదనపడుతున్న సీఐలు శనివారం హైదరాబాద్‌లో ఓ హోటల్‌లో రహస్య సమావేశం ఏర్పాటు చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. కొంత మంది సీఐలు హోంమత్రి నాయిని నర్సింహారెడ్డిని కలిసి వారికి జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు అవకాశం ఇవ్వలేదని వెల్లడించారు. అక్కడ పని చేసే ఓ అధికారి ఈ విషయంలో రింగు లీడర్‌గా మారి చక్రం తిప్పుతూ తమకు అన్యాయం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తిరిగి సాయంత్రం అందరు ఒక్క చోట కలిసి సామూహిక సెలవుపై వెళ్లేవరకు ముందస్తుగా తమ సెల్ ఫోన్‌లను స్విచాఫ్ చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిసింది. కాగా, చాలా మంది 1991 బ్యాచ్ అధికారులు సెల్ ఫోన్‌లు శనివారం నుంచే పని చేయకుండా ఉండిపోయాయి. మరికొందరివి పర్సనల్ నెంబర్లు మాత్రమే పని చేస్తున్నాయి. తమ సమస్యలపై కార్యాచరణ సిద్ధం చేసుకునేందుకు సొంత నెంబర్లు వాడుతున్నట్టు వెల్లడించారు. ఇంకా కొందరు సీఐలు అధికారికంగా సెలవు పెట్టి స్వగ్రామాలకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఆరు నెలల క్రితం డీఎస్పీలుగా పతోన్నతులు కల్పించి ఇప్పటికి జీవో జారీ చేయకపోవడంతో ఇష్టంగా ఉద్యోగం చేయలేకపోతున్నారు. వీరి భవితవ్యంపై హోంమంత్రి, పోలీసు ఉన్నతాధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్రిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్సులో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. క్షణం 3. [illegible] 4. [illegible]
చెప్పగలరా? : పాయసం

వరదలో చిక్కుకున్న భవన నిర్మాణ కార్మికులు

- శనివారం అర్ధరాత్రి కాపాడిన ములుగు పోలీసులు
- మహ్మద్‌గౌస్‌పల్లి - సాధిరెడ్డిపల్లి గ్రామాల మధ్య సంఘటన



భవన నిర్మాణ కార్మికులతో డీఎస్పీ, ఎస్సై

ములుగు: మండలంలోని మహ్మద్‌గౌస్‌పల్లి, నల్లబెల్లి మండల పరిధిలోగల సాధిరెడ్డిపల్లి గ్రామాల మధ్య వాగులో శనివారం రాత్రి నలుగురు భవన నిర్మాణ కార్మికులు చిక్కుకున్నారు. వీరిని ములుగు డీఎస్పీ కె.దక్షిణామూర్తి, ఎస్సై ఓదెల వెంకటేష్ స్థానికుల సహాయంతో కాపాడారు. వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరుకు చెందిన పరకాల తిరుపతి, బయ్యా సురేష్, జిల్లెల సంపత్, బోల్ల రవిందర్ భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్నారు. నల్లబెల్లి మండలంలోని రేలకుంటలో ఓ ఇంటి నిర్మాణ పనులు ముగించుకొని సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. కాలినడకన వస్తున్న వీరు సాధిరెడ్డిపల్లి వాగును దాటే క్రమంలో వరదలో చిక్కుకున్నారు. ఎటూ వెళ్లలేని పరిస్థితిలో కాపాడాలంటూ కేకలువేశారు. సాయంత్రం 6గంటల ప్రాంతంలో వీరిని గుర్తించిన స్థానికులు వెంటనే ములుగు పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ దక్షిణామూర్తి, ఎస్సై వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఒడ్డుకు సుమారు 200లమీటర్ల దూరంలో ఆ నలుగురు ఉండడం, ఎగువ ప్రాంతం నుంచి భారీ వరద ముంచెత్తుతుండటంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. రాత్రి 11.30గంటల సమయంలో గజ ఈతగాళ్ల సహకారం తీసుకున్న పోలీసులు తాళ్ల సహాయంతో వారిని బయటకు తీసుకువచ్చారు. అనంత రం ఎస్సై జీపులో ఆత్మకూరుకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకొని వెంటనే స్పందించిన ములుగు పోలీసులకు బాధితులతోపాటు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మారావుపేటలో నేలకూలిన ఇల్లు



నేలకూలిన ఇల్లు

గణపురం: మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో మేకల స్వరూపకు చెందిన ఇల్లు ఆదివారం ఉదయం నేలకూలింది. మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం రాత్రి ఇరువైపులా మట్టి గోడలు కూలిపోగా ఆదివారం ఉదయం వెనుకవైపు ఇల్లు నేలకూలింది. ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

విజయవంతమైన 2వ వారం



ASIAN CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ 11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30
Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30
ASIAN RADHIKA కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK LB.NAGAR 11.00,2.00,10.20
ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్‌ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్


సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా ఎ/సి చింతల్
మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
మంజీరా మాల్ - కూకట్‌పల్లి
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్
"విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి

70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా ఎ/సి చింతల్
మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
మంజీరా మాల్ - కూకట్‌పల్లి
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

తారకరామా 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట్
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ ఎ/సి - ఆర్.సి.పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

ALANKAR అలంకార్ - లంగర్‌హౌజ్
సెన్సేషన్ ఇన్‌సోమియా - ఖైరతాబాద్
INDRA CINEMAS రామకృష్ణ - అబిడ్స్
సూపర్ ఎ/సి - బాలాపూర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
శ్రీరామా - బహుదుర్‌పుర
సాయిరంగా - మియాపూర్
వైజయంతి - నాచారం

BR హైటెక్ - మాదాపూర్
విమల్ ఎ/సి - బాలానగర్
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
ఈశ్వర్ - అత్తాపూర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
సంతోష్ - ఇబ్రహీంపట్నం
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

KFC ENTERTAINMENT


బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న భక్తులు


జనగామలో బోనాలతో తరలివస్తున్న మహిళలు


పోచమ్మగుడిలో బోనాలు సమర్పిస్తున్న మహిళలు

బోనమెత్తిన జిల్లా

ఊరూరా ఘనంగా ఉత్సవాలు

- దప్పుచప్పుళ్లతో తరలివచ్చిన మహిళలు
- అమ్మవారికి నైవేద్యం సమర్పించిన భక్తులు
- పూనకంతో ఊగిపోతూ నర్తించిన శివసత్తులు
- బంధువులతో ఇంటింటా పండుగ వాతావరణం
- విందు వినోదాలతో మునిగితేలిన ప్రజానీకం


జనగామలో బోనమెత్తుకున్న శివసత్తుల విన్యాసం

జనగామ కల్చరల్ : శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో జిల్లావ్యాప్తంగా పల్లెలు, పట్టణాలలో బోనాల పండుగ వైభవంగా జరిగింది. జనగామ పట్టణంలో శివసత్తుల నృత్యాలు, పూనకాలతో ఊగిపోయారు. డప్పు చప్పుళ్ల, డోలు వాయిద్యాల మధ్య మహిళలు బోనాలతో దేవాలయాలకు బయల్దేరారు. పట్టణంలోని పోచమ్మ తల్లి దేవాలయం, మహంకాళి దేవాలయాలలో బోనాల జాతర ఘనంగా జరిగింది. ఉదయం నుంచే మహిళలు


మహంకాళి ఆలయంలో అమ్మవారు


బోనం ఎత్తుకొని వస్తున్న మహిళ


జనగామలో పోచమ్మ తల్లికి మొక్కుతున్న మహిళ

బోనాలతో దేవాలయాలకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. జనగామ మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ బండ పద్మ బోనమెత్తుకొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. 5వ వార్డు, 8వ వార్డులలో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. కౌన్సిలర్లు ఆలేటి లక్ష్మి, జక్కుల అనిత, జక్కుల వేణు, ఆలేటి సిద్దిరాములు, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి పాల్గొన్నారు. బీరప్పగడ్డ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని అమ్మబావి ప్రాంతంలో ఉప్పలమ్మ దేవాలయం, విజయ దుర్గామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఎర్రగొల్లపహాడ్, చీటకోడూరులో బోనాలు ఘనంగా జరిగాయి. సర్పంచులు బైరగోని చంద్రం, ఎల్లబోయిన ఎల్లమ్మ, ఎంపీటీసీ సింగరి స్వప్న తదితరులు పాల్గొన్నారు. శామీర్‌పేటలో శివసత్తుల పూనకాలు, డోలు వాయిద్యాల మధ్య మహిళలు పాటలు పాడుతూ దేవాలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బనుక రమాదేవి, ఎంపీటీసీ గనిపాక మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలో గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. తమ కుటుంబాలను, పంటలను చల్లంగా చూడాలంటూ బోనాలతో ఆయా ఆలయాల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. ప్రముఖ శైవక్షేత్రమైన కొడవటూరు సిద్ధేశ్వరాలయం భక్తుల రద్దీతో కిటకిటలాడింది.

నర్మెట : మండలంలో ప్రజలు పోచమ్మ, ఎల్లమ్మ గ్రామ దేవతలకు బోనాలు చేసి నైవేద్యాలు సమర్పించారు. మండల కేంద్రంలో పోచమ్మకు, ఎల్లమ్మకు డప్పుచప్పుల్లతో, శివసత్తుల పూనకాలతో బోనాలను తీసుకెళ్లి నైవేద్యాలను సమర్పించారు. సకాలంలో వర్షాలు కురువాలని, పంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.

చిలుపూర్ : మండలంలోని కృష్ణాజీగూడెంలో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో పోచమ్మ, ఎల్లమ్మ దేవతల విగ్రహాలను ఘనంగా ప్రతిష్ఠించారు. ఆదివారం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జక్కుల రాజయ్య, సర్పంచ్ ఎర్రబెల్లి చేరాలు ఆధ్వర్యంలో పూజారి మారపాక అశోక్ వేద మంత్రాల నడుమ ఘనంగా విగ్రహాలను ప్రతిష్ఠించి బోనాలు సమర్పించారు.

గుండాల : మండలంలోని సుద్దాల, బ్రాహ్మణపల్లి, మాసాన్‌పల్లి గ్రామాలలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. ఎద్దుల బండ్లను అలంకరించి గ్రామదేవతల చుట్టూ తిప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బద్దుల అయిలమ్మ, బండారు మంజుల, కేమిడి కృష్ణవేణి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బడక మల్లయ్య, ఎంపీటీసీ ఎం. మాధవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


చిలుపూర్ మండలం కృష్ణాజీగూడెంలో నూతనంగా ప్రతిష్ఠించిన పోచమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న గ్రామస్థులు


గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో బోనాలతో మహిళలు


నర్మెట మండలం వెల్దండలో పోచమ్మకు బోనాలు తీసుకెళ్తున్న మహిళలు